అధ్వాన రోడ్లు.. అవస్థల ప్రయాణం

- గుంతలమయంగా మారిన ప్రధాన రహదారులు
- మరమ్మతులు చేయని అధికారులు
- ప్రమాదాల బారిన పడుతున్న ద్విచక్రవాహనదారులు

కూకట్‌పల్లి, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): నిత్యం లక్షలాది మంది ప్రయాణం చేసే ముంబై జాతీయ రహదారిలో ఎక్కడ పడితే అక్కడ గుంతలు కనబడుతున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని ద్విచక్రవాహనదారులు వాహనాలు నడుపుతున్నారు. కూకట్‌పల్లి జోనల్ పరిధిలో ఉన్న ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లు సైతం చాలా వరకు దెబ్బతిన్నాయి. వర్షాలతో రోడ్లు కంకర తేల డంతో పాటు ప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయి.



గుంతలమయంగా మారిన మూసాపేట నుంచి కూకట్‌పల్లి వైజంక్షన్‌కు వెళ్లే రహదారి



గుంతలమయంగా మారిన సాయిబాబానగర్ నుంచి మెట్రో వైపు వెళ్లే రోడ్డు

మూసాపేట పరిధిలో..

మూసాపేట మెట్రో స్టేషన్ నుంచి కూకట్‌పల్లి వై జంక్షన్‌కు వెళ్లే జాతీయ రహదారిలో రోడ్డు గుంత లమయంగా మారింది. గుంతల్లో వర్షం నీరు నిండి ఉండటంతో ద్విచక్రవాహనదారులు గాయాలపాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. సర్కిల్ కార్యాలయం నుంచి మూసాపేటకు వెళ్లే ప్రధాన రహదారి కూడా రోడ్డు గుంతలమయంగా మారింది.

కూకట్‌పల్లి డివిజన్‌లో..

కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో కూకట్ పల్లి డివిజన్‌లోని మైత్రినగర్, సాయినగర్, సాయి బాబానగర్‌తో పాటు పలు కాలనీలలో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. సాయిబాబానగర్ ప్రధాన రోడ్డు వర్షా లకు కొట్టుకుపోయింది. షాపూర్, కుత్బుల్లాపూర్, కూక ట్‌పల్లి, జగద్గిరిగుట్ట నుంచి వచ్చే వేలాది మంది ఇదే మార్గంలో కూకట్‌పల్లి మెట్రో మీదుగా హైటెక్ సిటీ వైపు వెళ్తుంటారు. రోడ్డు పూర్తిగా దెబ్బతిన డంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాహ నాలు నడపాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నల్లచెరువు సమీపంలో మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న గుంత

ప్రమాదకరంగా ఉన్న గుంత..

నల్లచెరువు పార్కు శేషాద్రినగర్ వైపు ఉన్న గేటు ఎదురుగా మూలమలుపులో గుంత ప్రమాదకరంగా ఉందని కాలనీవాసులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూలమలుపులో ఉన్న గుంతలో ద్విచక్రవాహన దారులు పడటంతో ఎంతో మంది గాయాలబారిన పడ్డారని, అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఇంజనీ రింగ్ అధికారులు నిద్రమత్తు వీడి కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో ప్రమాదక రంగా ఉన్న గుంతలను పూడ్చాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మరమ్మతులు చేస్తాం

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో చాలా రోడ్లకు ఇప్పటికే మరమ్మతులు చేశాం. ప్రమాదకరంగా ఉన్న ప్రకాశ్‌నగర్ రోడ్డుకు రెండు నెలల క్రితమే సీసీ వేశాం. కురుస్తున్న వర్షాలతో చాలా చోట్ల రోడ్లు గుంతల మయంగా మారాయి. వాటిని గుర్తించి వీలైనంత త్వరగా మరమ్మ తులు చేయిస్తాం. **- జూపల్లి సత్యనారాయణ, కూకట్‌పల్లి కార్పొరేటర్**

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను నేరుగా కలిసి రాతపూర్వకంగా తెలియజేయవచ్చు. సర్కిల్ కార్యాలయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేసి పరిష్కారం కోర వచ్చు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారు.

అవంతినగర్ కాలనీ కమాన్ ప్రారంభం



అవంతినగర్ కమాన్‌ను ప్రారంభిస్తున్న గోపిశెట్టి నిరంజన్

అల్లాపూర్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్ పరిధిలోని అవంతినగర్ కాలనీవాసుల స్వీయ నిధులతో కాలనీ ముఖద్వారం (కమాన్)ను ఇటీవల నిర్మించారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపి శెట్టి నిరంజన్ దాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవంతి నగర్ కాలనీవాసులు అభినందనీయులని, ప్రభుత్వ నిధులతో నిర్మించాలని వేచి చూడకుండా తమ స్వీయ నిధులతో కమాన్ నిర్మిం చడం ఇతర కాలనీల సంక్షేమ సంఘాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఇదే కాలనీ సంఘం వారు 2022లో కమ్యూనిటీ హాలును కూడా ఇదే తరహాలో సొంత నిధులతో నిర్మించారని నిరంజన్ గుర్తు చేశారు. కాలనీ వాసులంతా ఇదే విధంగా ఐకమత్యంగా ఉండి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలకా లని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి బాలరంగప్ప, ఉపాధ్యక్షుడు ప్రతాప్, కె.రామిరెడ్డి, కోశాధికారి అర్జున్, సలహాదారుడు జెట్టి నరసింహులు, కార్యదర్శులు మల్లయ్య, రాకేష్, రమణ, కమల్, పరశురాం పాల్గొన్నారు.

బారికేడ్లు సరే.. రోడ్డును తెరిచేదెన్నడు?



ఎన్ఎస్ఎల్ మాల్ ఎదుట పార్కింగ్ చేయకుండా ఏర్పాటు చేసిన బారికేడ్లు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): ఎన్ఎస్ఎల్ మాల్ ఎదుట ఉన్న సిగ్నల్ వద్ద వాహనాలు నిలపకుండా ట్రాఫిక్ పోలీసులు ఆది వారం బారికేడ్లు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. అయితే ఐదోఫేజ్ హెచ్ఐజీ రెసిడెంట్స్ సొసైటీ సభ్యులు అక్కడ మూసేసిన రోడ్డును తెరవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1 నుంచి నెక్సస్ మాల్ చౌరస్తాకు గతంలో మాదిరిగానే రాకపోకలకు అవకాశం కల్పిస్తే ఐదోఫేజ్‌లోని ఇంటర్నల్ రోడ్లపై ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని చెబుతున్నారు. లక్షలు వెచ్చించి నిర్మించిన సిగ్నల్ ఆన్ చేయకుండా సిమెంట్ దిమ్మెలతో క్లోజ్ చేసి ఐదోఫేజ్‌లో యూ టర్న్ ఏర్పాటు వల్ల పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

'సేవా భారతి' ట్రస్టీగా రవీంద్రనాథ్



రవీంద్రనాథ్‌ను సన్మానిస్తున్న 'సేవా భారతి' ప్రతినిధులు

అల్లాపూర్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): గత కొన్నేళ్లుగా అర్హులైన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, మహిళలకు కుట్టు మిషను తర్ఫీదుతో పాటు ఉచి తంగా మిషన్ల అందజేత వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న 'సేవా భారతి' ట్రస్టీగా సామాజికవేత్త దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్‌ను నియమించారు. ఈ విషయమై రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. 'సేవా భారతి' చేస్తోన్న సామాజిక సేవ ద్వారా స్ఫూర్తి చెందానని, తాను కూడా సేవాభావంతో పలు కార్యక్రమాలు నిర్వ హించానన్నారు. పర్యవరణ పరిరక్షణకై మొక్కలను ఉచితంగా పంపిణీ చేయటం, ఆపత్కాలంలో పేదలకు నిత్యావసరాలు, దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. 'సేవా భారతి' తనపై ఉంచిన బాధ్యతను నిబద్ధతతో నెర వేర్చుతానని ఆయన పేర్కొన్నారు. శనివారం రాత్రి మోతీనగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సేవా భారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు. ట్రస్టీగా నియమిస్తూ రవీంద్రనాథ్‌ను శాలువాతో సన్మానించారు.

లారీని ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు.. డ్రైవర్‌కు గాయాలు



టిప్పర్ లారీని వెనుక నుంచి ఢీకొట్టిన ప్రైవేటు బస్సు, ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్న పోలీసులు

బాలానగర్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా నుంచి జీడిమెట్ల వైపు వెళుతున్న లారీని ఓవర్ టేక్ చేయబోయిన ఓ ప్రైవేటు బస్సు వేగంగా వచ్చి టిప్పర్ లారీని ఢీకొట్టింది. ఈ ఘటన ఆదివారం ఉదయం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉషా కంపెనీ సమీపంలో జరిగింది. నర్సాపూర్ చౌరస్తా నుంచి లారీ జీడిమెట్ల వైపు వస్తుండగా ప్రైవేటు బస్సు వెనుక నుంచి ఓవర్ టేక్ చేయబోయి ముందు భాగం లారీ వెనుక బాడీకి తగి లింది. దీంతో బస్సు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. స్పందించిన స్థానికులు బస్సు డ్రైవర్‌ను ఆటోలో చికిత్స కోసం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. లారీ బస్సు రోడ్డుపై నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో సమాచారం అందు కున్న బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు అక్కడకు చేరుకుని లారీ, ప్రైవేటు బస్సును పక్కకు తీసి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి: కూన

షాపూర్‌నగర్, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు, అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఆదివారం షాపూర్‌నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కొందరు ఆహ్వాన పత్రికలు అందజేయగా, మరికొందరు తమ కాలనీల్లోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని కోరారు. స్థానిక సమస్యల పరిష్కా రానికి తనవంతు కృషి చేస్తానని శ్రీశైలంగౌడ్ వారికి హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

కాలనీ ఒకటే.. పేర్లు అనేకం!

- ప్రాంతాలను విభజించి కొత్త పేర్లు పెడుతున్న లోకల్ లీడర్లు
- పెత్తనం చెలాయించేందుకేనంటున్న స్థానికులు
- చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు

హైదర్‌నగర్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): కాలనీ ఒకటే.. కానీ పేర్లు అనేకం ఇదేంటి అనుకుంటున్నారా? అవును మీరు పీజేఆర్‌నగ ర్‌కు వెళ్తే ఇట్టే తెలిసిపోతుంది. అక్కడ నివాసం ఉంటున్న వారికి అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్ల మ్మబండ ప్రాంతంలోని పీజేఆర్‌నగర్‌లో నెలకొన్న పరిస్థితి ఇది. 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జేఎన్ఎన్ఆర్ఎం గృహ సముదా యాలను అర్హులైన పేదలకు కేటాయించింది. పేదల పెన్నిధిగా పనిచే సిన అప్పటి ఎమ్మెల్యే, దివంగత నేత పీజేఆర్ పేరు పెట్టారు. సర్వే నంబర్ 57, 336 రెండూ ప్రభుత్వ సర్వే నంబర్లు. కానీ అక్కడ రాజ కీయం చేయడానికి బ్లాకులను విడగొట్టి కొత్త పేర్లు పెట్టి పెత్తనంచెలా యించేందుకు కొందరు పూనుకున్నారు. జీహెచ్‌ఎంసీ రూ.2 కోట్ల వ్యయంతో సకల సౌకర్యాలతో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మిస్తుంటే అక్కడ కొందరు లీడర్లు వసూళ్లు చేసి ప్రభుత్వ జాగా కబ్జా చేసి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తున్నారు. ఇదంతా అలా ఉంటే తాజాగా మారుతీనగర్, పీజేఆర్‌నగర్ ఫేజ్-2 పేర్లతో స్థానిక నివాసితుల అడ్రస్‌ను గల్లంతు చేసే విధంగా నాయ కులు పేర్లు పెడుతుండటంతో స్థానిక నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ అక్రమంగా షెడ్లు నిర్మి స్తున్నా, ప్రైవేటు పేర్లతో కమా న్‌లు ఏర్పాటు చేస్తున్నా రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. కోట్ల రూపాయల విలువైన స్థలాలను ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసి అమ్మకానికి పెడుతున్నారన్న వార్తలు విని పిస్తున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు రంగంలోకి దిగి అడ్డుకో కపోతే భవిష్యత్తులో ఆ ప్రాంతంలో కాలనీ అవసరాలకు స్థలం ఉండ దని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పీజేఆర్‌నగర్ ఫేజ్-2 కమ్యూనిటీహాల్

ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీల ఏర్పాటు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): జనం రద్దీగా ఉండే ప్రాంతాల్లో వ్యాపార ప్రకటనల కోసం నిర్వాహకులు సర్కిల్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా జేఎన్‌టీయూ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తుంది. రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు ఎటువంటి అనుమతి లేకుండా ఇష్టారా జ్యంగా పెద్దపెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నెలల తరబడి అలానే ఉంచే స్తున్నారు. జేఎన్‌టీయూ చౌరస్తా, టెంపుల్ బస్టాప్, రమ్యగ్రౌండ్, నెక్సస్ మాల్ చౌరస్తా, కేపీహెచ్‌బీ కమాన్ ప్రాంతాల్లో ప్రమాదాలు పొంచి ఉన్నా సంబంధిత అధికారులు ఆమ్యామ్యాలు తీసుకుంటూ నిర్వాహకు లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, డీఆర్ఎఫ్ ఉద్యోగులు పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో అధికారికంగా ఉన్న హోర్డింగ్స్‌కు కాకుండా ఎవరికి ఇష్టమొచ్చిన ప్రదేశంలో వారు ఏర్పాటు చేసుకుంటు న్నారు. రూ.లక్షల్లో పెట్టాల్సిన ఖర్చు వేలల్లోనే అవుతుండటంతో అక్రమ మార్గంలో ఫ్లెక్సీల ప్రచారం జోరుగా సాగుతోంది.



జేఎన్‌టీయూ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సర్కిల్ ఫ్లెక్సీ



ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

ఆలయ ప్రాంగణంలో రాజకీయ ఫ్లెక్సీలు

- బీజేపీ నాయకుల అభ్యంతరం
- తొలగించిన జీహెచ్‌ఎంసీ సిబ్బంది

బోరబండ, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): బోరబండ బస్టాపు వద్దనున్న వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో రాజకీయ నాయకుల ఫొటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని తొలగించాలంటూ ఆదివారం ఆలయం వద్ద వారు నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న బోరబండ పోలీసులు బస్టాపు వద్దకు చేరు కుని బీజేపీ నాయకులతో చర్చించారు. ఆలయ ప్రాంగణంలో రాజకీయాలు చేయవద్దని పోలీసులు వారికి సూచించారు. దేవాదాయ శాఖ అధికారుల సూచనతో ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని జీహెచ్‌ఎంసీ సిబ్బంది తొలగించారు.

ప్రేమ, ఐక్యతలకు ప్రతీక ఓనం



ఓనం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

షాపూర్‌నగర్, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి): స్నేహం, ప్రేమ, ఐక్యత పరిమళం వెదజల్లే పండుగ ఓనం అని బీఆర్ ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానందర్ అన్నారు. ఆది వారం గాజులరామారం సర్కిల్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీ పారడైజ్ ఫంక్షన్‌హాల్‌లో మలయాలీస్ వెల్ఫేర్ సొసైటీ, జీడి మెట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన 22వ ఓనమ్ సెలబ్రేషన్స్‌కు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ, పుట్టిన ప్రాంతాన్ని, సంస్కృతీ సంప్రదాయాలను మరువ కుండా తాము నివసిస్తున్న ప్రాంతంలోనే ఓనమ్ పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్నేహం, ప్రేమ, ఐక్యతలకు ప్రతీక ఓనమ్ అని అన్నారు. కార్యక్రమంలో మలయాలీస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కె. పొన్నప్పన్, వైస్ ప్రెసిడెంట్ లాలూ కుట్టన్, జనరల్ సెక్రెటరీ సునీల్, ట్రెజరర్ ఈఎం బైజు, అడ్వైజర్ విశ్వనాథన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సునీల్, సీఎస్ రాజు, శిజు, ప్రదీప్, డానియల్, బీఆర్ఎస్ నాయకులు పుప్పాల భాస్కర్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

లక్ష్మీనగర్‌లో బాలుడి అదృశ్యం

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 5 (ఆంధ్ర జ్యోతి) : బాలుడు అదృశ్యమైన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకా రం.. ఆంధ్రప్రదేశ్‌లోని నర్సీపట్నానికి చెందిన లక్ష్మి గుండ్ల పోచం పల్లి లక్ష్మీనగర్ కాలనీలో నివాసముంటూ ఇళ్లలో పని చేస్తోంది. ఈమె మనవడు శ్యామ్‌కుమార్ (7) దసరా సెలవులకు ఇటీవల గుండ్లపోచంపల్లికి వచ్చాడు. ఈనెల 3వ తేదీన మనవడిని ఇంట్లో ఉంచి లక్ష్మి ఇళ్లలో పని చేసేందుకు వెళ్లింది. పని ముగించుకొని ఆమె తిరిగి వచ్చేసరికి శ్యామ్‌కుమార్ ఇంట్లో లేడు. చుట్టు పక్కల వారితో పాటు తెలిసిన వారిని అడిగినా బాలుడి ఆచూకీ లభించ లేదు. దీంతో లక్ష్మి పేట్‌బషీరాబాద్ పోలీ సులకు ఆదివారం ఫిర్యాదు చే యగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీలో పలువురి చేరిక

గచ్చిబౌలి, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి పలువురు బీజేపీ పట్ల ఆక ర్షితులవుతున్నారని నియో జకవర్గ పార్టీ ఇన్‌చార్జి రవి కుమార్‌యాదవ్ అన్నారు. ఆదివారం మసీద్‌బండ లోని పార్టీ కార్యాయలంలో కూకట్‌పల్లి, పాపిరెడ్డినగ ర్‌కు చెందిన పలువురు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ నాయకత్వానికి ఆకర్షితులై దేశ, రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ సరైనదని గుర్తించి పెద్దఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. దేశం కోసం, ధర్మం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న మోదీ నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. క్యాక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, కవిత, పవన్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న రవికుమార్‌యాదవ్

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజా ర్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 23, వంకాయ 45, బెండకాయ 35, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 45, కాకరకాయ 32, బీరకాయ 45, క్యాబేజీ 22, బీన్స్ 75, క్యారెట్ 55, గోబి పువ్వు 30, దొండకాయ 40, చిక్కుడు కాయ 65, గోరు చిక్కుడు 55, బీట్‌రూట్ 45, క్యాప్సికం 55, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 50, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 45, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 55, లోబా 40, ఆ కాక రకాయ 85. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఘనంగా అమ్మవారి విగ్రహం ఊరేగింపు



ఊరేగింపులో పాల్గొన్న బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ నాలుగోఫే జ్‌లో శివదళ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి శనివారం రాత్రి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి కృపతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అమ్మవారిని ఊరేగింపుతో కూకట్‌పల్లి ఐడీ ఎల్ ట్యాంక్‌కు నిమ్మనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ రాయ్, విశ్వ నాథ్, ఏవీకే కృష్ణ, వినయ్, శివ, అనిల్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

మీ కోసం..

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. మీ వార్డు పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు గల్లీల్లో రోడ్లు వేయలేదా? గుంతలు పడి ఉన్నాయా? రోడ్లపై నీరు నిలుస్తుందా? ఎవరైనా వ్యక్తిగత పనుల కోసం రోడ్లను తవ్వుతున్నారా? ఇలాంటివి ఏమి ఉన్నా ఫోన్‌లో కూడా అధికారులకు సమాచారం అందించి వాటికి పరిష్కారం ఎప్పటి లోగా చూపుతారో అడిగి తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి. గోవర్ధన్ గౌడ్	9154299633
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్- జి.నిఖిల్ రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ	7331189482
బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ	7331170683
కూకట్‌పల్లి, కె.సాయి ప్రసన్న, ఏఈ	7995007398
వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ	9948152336
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. రమేష్	9909732030
హైదర్‌నగర్- సీలం రాజీవ్, ఏఈఈ	7995009083
ఆల్విన్‌కాలనీ, ఎస్.శ్రావణి, ఏఈ	7337557252

మూసాపేట్ సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇ.యు. రమేష్	9949994029
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
బాలాజీనగర్, వర్షిణి, ఏఈఈ	9381121636
అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి	9701362691
మూసాపేట్, శైలజ, ఏఈఈ	9347357473
ఫతేనగర్- పొడుగు రాధాకృష్ణ, ఏఈఈ	9703896873

వేములవాడ రాజన్నను దర్శించుకున్న నాగరాజు



రాజన్నను దర్శించుకున్న కర్క నాగరాజు

హైదర్‌నగర్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కర్క నాగరాజు కుటుంబ సభ్యులతో కలిసి వేముల వాడ రాజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకన్న, కమల్ కిషోర్, ప్రేమ్‌కుమార్, లోహిత్, కార్తీక్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి

చందానగర్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి చక్కటి వేదిక అని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ అన్నారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్, హఫీజ్‌పేట్, మియాపూర్, చందానగర్ డివిజన్లకు చెందిన ప్రజలు తమ కాలనీలలో ఉన్న సమస్యలను లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.



నల్లగండ్లలో పార్క్ క్లినిక్స్ హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు

'పార్క్ క్లినిక్స్' ప్రారంభం

గచ్చిబౌలి, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కు క్లినిక్స్ హాస్పిటల్‌ను కార్పొరేటర్లు నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ సాయిబాబాతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. మధ్య తరగతి, పేదలకు అందుబాటు ధరల్లో వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవీందర్‌రావు, మోహన్‌గౌడ్, నాయకులు రాంమోహన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, మిరియాల రాఘవరావు, మంత్రిప్రగడ సత్యనారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



ది హౌస్ ఆఫ్ కోయిలాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

'ది హౌస్ ఆఫ్ కోయిలా' ప్రారంభం

బంజారాహిల్స్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): కాఫీ షాపులు యువతకు కొత్త స్నేహాలను అందిస్తాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ కాకతీయ హిల్స్ రోడ్ నంబరు 11లో ఏర్పాటు చేసిన 'ది హౌస్ ఆఫ్ కోయిలా- కిచెన్, కేఫే, అండ్ బేక్ హౌస్'ను ఆదివారం టీపీసీసీ జనరల్ సెక్రటరీ, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, కొత్తదనం కోరుకునే ఆహార ప్రియుల కోసం ఇలాంటి కాఫీ షాపులు అహ్లాదకరమైన వాతావరణంతో పాటు మంచి ఆహారాన్ని అందిస్తున్నాయన్నారు. 'ది హౌస్ ఆఫ్ కోయిలా' డైరెక్టర్ రేవతి మాట్లాడుతూ, శాకాహార, మాంసాహార, దక్షిణ భారత వంటకాలతో పాటు పిజ్జాలు, తాజా బ్రెడ్‌లు, కేకులు, ఆర్టిసనల్ కాఫీలు, ఐస్ క్రీమ్‌లు, డెజర్ట్‌లు తమ వద్ద ప్రత్యేకమన్నారు.



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న రవికుమార్‌యాదవ్

బీజేపీలో పలువురి చేరిక

గచ్చిబౌలి, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి పలువురు బీజేపీ పట్ల ఆకర్షితులవుతున్నారని నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ అన్నారు. ఆదివారం మసీద్‌బండలోని పార్టీ కార్యాయలంలో కూకట్‌పల్లి, పాపిరెడ్డినగర్‌కు చెందిన పలువురు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ నాయకత్వానికి ఆకర్షితులై దేశ, రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ సరైనదని గుర్తించి పెద్దఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. దేశం కోసం, ధర్మం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న మోదీ నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. క్యాక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, కవిత, పవన్ తదితరులు పాల్గొన్నారు.



రాజన్నను దర్శించుకున్న కర్క నాగరాజు, ఆయన కుటుంబ సభ్యులు

వేములవాడ రాజన్నను దర్శించుకున్న నాగరాజు

హైదర్‌నగర్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కర్క నాగరాజు కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకన్న, కమల్ కిషోర్, ప్రేమ్‌కుమార్, లోహిత్, కార్తీక్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

చందానగర్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): చందానగర్ పీజేఆర్ ఎన్‌క్లేవ్‌లోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు ఉదయం గణపతిహోమం చేశారు. అనంతరం ప్రసాద్‌గురుస్వామి, అర్చకుడు కమలాకర్‌శర్మ దీక్షదారులకు మాలలు వేశారు.



ఇటీవల కురిసిన వర్షాలకు సెవెన్‌హిల్స్ రెస్టారెంట్ ప్రాంతంలో గుంతలమయంగా మారిన రోడ్లపై సీసీ వేసి మరమ్మతులు చేస్తున్న పోలీసులు

- మియాపూర్, (ఆంధ్రజ్యోతి)



దుర్గామాత శోభాయాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తదితరులు



కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీ-ఏబ్లాక్‌లో అమ్మవారి పూజలో పాల్గొన్న మహిళా సంఘాల సభ్యులు

ఘనంగా దుర్గాదేవి శోభాయాత్ర

గచ్చిబౌలి, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి తారానగర్, ఆదర్శనగర్, లింగంపల్లి, బాపునగర్‌లో దేవీ నవరాత్రి సందర్భంగా 11రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవి విగ్రహాలకు కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ శనివారం రాత్రి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండప నిర్వాహకులు దుర్గామాత విగ్రహాన్ని సుందరంగా అలంకరించి శోభయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో నాయకులు వీరేశంగౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్, ఎస్‌ఎల్‌వీడీసీ అధ్యక్షుడు గడ్డం రవియాదవ్, ప్రవీణ్, నరేందర్, హనుమాన్‌యూత్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మహిళా సంఘాల ఆధ్వర్యంలో..

కొండాపూర్ శ్రీరామ్‌నగర్ కాలనీ ఏ-బ్లాక్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో 18 ఏళ్లుగా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దుర్గామాత శోభయాత్ర సందర్భంగా నృత్యాలు, మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాయాసింగ్, విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, చంద్రకళ, దేవిక, వరాలు, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

కాలనీ ఒకటే.. పేర్లు అనేకం!

- ప్రాంతాలను విభజించి కొత్త పేర్లు పెడుతున్న లోకల్ లీడర్లు
- పెత్తనం చెలాయించేందుకేనంటున్న స్థానికులు
- చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు

హైదర్‌నగర్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): కాలనీ ఒకటే.. కానీ పేర్లు అనేకం ఇదేంటి అనుకుంటున్నారా? అవును మీరు పీజేఆర్‌నగర్‌కు వెళ్తే ఇట్టే తెలిసిపోతుంది. అక్కడ నివాసం ఉంటున్న వారికి అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రాంతంలోని పీజేఆర్‌నగర్‌లో నెలకొన్న పరిస్థితి ఇది. 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జేఎన్‌ఎన్‌ఆర్‌ఎం గృహ సముదాయాలను అర్హులైన పేదలకు కేటాయించింది. పేదల పెన్నిదిగా పనిచేసిన అప్పటి ఎమ్మెల్యే దివంగత నేత పీజేఆర్ పేరు పెట్టారు. సర్వే నంబర్ 57, 336 రెండూ ప్రభుత్వ సర్వే నంబర్లు. కానీ అక్కడ రాజకీయం చేయడానికి బ్లాకులను విడగొట్టి కొత్త పేర్లు పెట్టి పెత్తనంచెలాయించేందుకు కొందరు పూనుకున్నారు. జీహెచ్‌ఎంసీ రూ.2 కోట్ల వ్యయంతో సకల సౌకర్యాలతో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మిస్తుంటే అక్కడ కొందరు లీడర్లు వసూళ్లు చేసి ప్రభుత్వ జాగా కబ్జా చేసి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తున్నారు. ఇదంతా అలా ఉంటే తాజాగా మారుతీనగర్, పీజేఆర్‌నగర్ ఫేజ్-2



పీజేఆర్‌నగర్ ఫేజ్-2 కమ్యూనిటీహాల్

పేర్లతో స్థానిక నివాసితుల అడ్రస్‌ను గల్లంతు చేసే విధంగా నాయకులు పేర్లు పెడుతుండటంతో స్థానిక నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్నా, ప్రైవేటు పేర్లతో కమాన్‌లు ఏర్పాటు చేస్తున్నా రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. కోట్ల రూపాయల విలువైన స్థలాలను ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసి అమ్మకానికి పెడుతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు రంగంలోకి దిగి అడ్డుకోకపోతే భవిష్యత్తులో ఆ ప్రాంతంలో కాలనీ అవసరాలకు స్థలం ఉండదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి: కూన

షాపూర్‌నగర్, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు, అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఆదివారం షాపూర్‌నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కొందరు ఆహ్వాన పత్రికలు అందజేయగా, మరికొందరు తమ కాలనీల్లోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని కోరారు. స్థానిక సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని శ్రీశైలంగౌడ్ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి

గాజులరామారం, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ విమర్శించారు. గాజులరామారం డివిజన్‌లోని భవానీనగర్‌లో కొత్త రోడ్డు వేసేందుకు రూ. 41 లక్షలు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో రోడ్డు పనులు ప్రారంభించే ప్రాంతంలో ఆయన ఆదివారం పర్యటించారు. తమ బస్తీకి సరైన రోడ్డు సదుపాయం లేక ఇబ్బంది పడుతున్నామని కొద్ది రోజుల భవానీనగర్ వాసులు శ్రీశైలం గౌడ్‌ను కలిసి చెప్పడంతో ఆయన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో మాట్లాడి నూతన రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ, ప్రతాప్‌రెడ్డి , పాండు, నర్సింగరావు, మహికుమార్ చౌదరి పాల్గొన్నారు.



ఓనం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

ప్రేమ, ఐక్యతలకు ప్రతీక ఓనం

షాపూర్‌నగర్, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి): స్నేహం, ప్రేమ, ఐక్యత పరిమళం వెదజల్లే పండుగ ఓనం అని బీఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానందర్ అన్నారు. ఆదివారం గాజులరామారం సర్కిల్ పరిధిలోని హెచ్‌ఏఎల్ కాలనీ పారడైజ్ ఫంక్షన్‌హాల్‌లో మలయాలీస్ వెల్ఫేర్ సొసైటీ, జీడిమెట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన 22వ ఓనమ్ సెలబ్రేషన్స్‌కు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పుట్టిన ప్రాంతాన్ని, సంస్కృతీ సంప్రదాయాలను మరువ కుండా తాము నివసిస్తున్న ప్రాంతంలోనే ఓనమ్ పండుగను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్నేహం, ప్రేమ, ఐక్యతలకు ప్రతీక ఓనమ్ అని అన్నారు. కార్యక్రమంలో మలయాలీస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కె. పొన్నప్పన్, వైస్ ప్రెసిడెంట్ లాలూ కుట్టన్, జనరల్ సెక్రెటరీ సునీల్, ట్రెజరర్ ఈఎం బైజు, అడ్వైజర్ విశ్వనాథన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సునీల్, సీఎన్ రాజు, శిజు, ప్రదీప్, డానియల్, బీఆర్‌ఎస్ నాయకులు పుప్పాల భాస్కర్, శ్రీనివాస్‌యాదవ్, సంజయ్, కమలాకర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆలయ ప్రాంగణంలో రాజకీయ ఫ్లెక్సీలు

- బీజేపీ నాయకుల అభ్యంతరం
- తొలగించిన జీహెచ్‌ఎంసీ సిబ్బంది

బోరబండ, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): బోరబండ బస్టాపు వద్దనున్న వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో రాజకీయ నాయకుల ఫొటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని తొలగించాలంటూ ఆదివారం ఆలయం వద్ద వారు నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న బోరబండ పోలీసులు బస్టాపు వద్దకు చేరుకుని బీజేపీ నాయకులతో చర్చించారు. ఆలయ ప్రాంగణంలో రాజకీయాలు చేయవద్దని పోలీసులు వారికి సూచించారు. దేవాదాయ శాఖ అధికారుల సూచనతో ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని జీహెచ్‌ఎంసీ సిబ్బంది తొలగించారు.



ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ



ఉత్సవాల్లో పాల్గొన్న స్వయం సేవకులు

ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవాలు

మియాపూర్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): విజయదశమి పండుగ అధర్మంపై ధర్మం విజయం సాధించిన రోజు అని స్వయం సేవక్ ఎం.శ్రీధర్ రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన విజయదశమి వేడుకల్లో పాల్గొని మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. 1925లో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ అనేక అవరోధాలు ఎదుర్కొని ఎన్నో విజయాలను సాధించి 2025లో శతజయంతి ఉత్సవాలను జరుపుకుంటుందన్నారు. హిందూ ఐక్యతతోనే భారతదేశం విశ్వ గురువుగా నిలబడుతుందని ఆయన పేర్కొన్నారు. పంచ పరివర్తన పేరుతో పౌర విధులు, కుటుంబ ప్రబోధన్, సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ అనే అంశాలను పాటించాలని, తద్వారా సమాజంలో మార్పు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మన నియా చింతపట్ల, కొండలరావు, స్వయం సేవకులు పాల్గొన్నారు.



అవంతినగర్ కమాన్‌ను ప్రారంభిస్తున్న గోపిశెట్టి నిరంజన్

అవంతినగర్ కాలనీ కమాన్ ప్రారంభం

అల్లాపూర్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్ పరిధిలోని అవంతినగర్ కాలనీవాసుల స్వీయ నిధులతో కాలనీ ముఖద్వారం (కమాన్)ను ఇటీవల నిర్మించారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ దాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవంతి నగర్ కాలనీవాసులు అభినందనీయులని, ప్రభుత్వ నిధులతో నిర్మించాలని వేచి చూడకుండా తమ స్వీయ నిధులతో కమాన్ నిర్మించడం ఇతర కాలనీల సంక్షేమ సంఘాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఇదే కాలనీ సంఘం వారు 2022లో కమ్యూనిటీ హాలును కూడా ఇదే తరహాలో సొంత నిధులతో నిర్మించారని నిరంజన్ గుర్తు చేశారు. కాలనీ వాసులంతా ఇదే విధంగా ఐకమత్యంగా ఉండి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలకాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి బాలరంగప్ప, ఉపాధ్యక్షుడు ప్రతాప్, కె.రామిరెడ్డి, కోశాధికారి అర్జున్, సలహాదారుడు జెట్టి నరసింహులు, కార్యదర్శులు మల్లయ్య, రాకేష్, రమణ, కమల్, పరశురాం పాల్గొన్నారు.

లారీని ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు.. డ్రైవర్‌కు గాయాలు

బాలానగర్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా నుంచి జీడిమెట్ల వైపు వెళుతున్న లారీని ఓవర్ టేక్ చేయబోయిన ఓ ప్రైవేటు బస్సు వేగంగా వచ్చి టిప్పర్ లారీని ఢీకొట్టింది. ఈ ఘటన ఆదివారం ఉదయం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉషా కంపెనీ సమీపంలో జరిగింది. నర్సాపూర్ చౌరస్తా నుంచి లారీ జీడిమెట్ల వైపు వస్తుండగా ప్రైవేటు బస్సు వెనుక నుంచి ఓవర్ టేక్ చేయబోయి ముందు భాగం లారీ వెనుక బాడీకి తగిలింది. దీంతో బస్సు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. స్పందించిన స్థానికులు బస్సు డ్రైవర్‌ను ఆటోలో చికిత్స కోసం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. లారీ బస్సు రోడ్డుపై నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో సమాచారం అందుకున్న బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు అక్కడకు చేరుకుని లారీ, ప్రైవేటు బస్సును పక్కకు తీసి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.



టిప్పర్ లారీని వెనుక నుంచి ఢీకొట్టిన ప్రైవేటు బస్సు.. ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

కిక్ బాక్సింగ్‌లో జశ్వన్, సాయి సత్తా

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ జూనియర్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో మియాపూర్‌కు చెందిన ఎస్. జశ్వన్, కె.వెంకట సాయి పతకాలు సాధించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని వైఎస్ పర్మార్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ పోటీల్లోని అండర్-16 కేటగిరీ 74 కిలోల విభాగంలో జశ్వన్ స్వర్ణం, అండర్-16 కేటగిరీ 57 కిలోల విభాగంలో వెంకట సాయి కాంస్య పతకాలు దక్కించుకున్నారు. మియాపూర్‌లోని రియాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో కోచ్ వెంకటేశ్వరరావు వద్ద వీరిద్దరు శిక్షణ తీసుకుంటున్నారు.



పతకాలతో జశ్వన్, సాయి

అధ్వాన రోడ్లు.. అవస్థల ప్రయాణం

- గుంతలమయంగా మారిన ప్రధాన రహదారులు
- మరమ్మతులు చేయని అధికారులు
- ప్రమాదాల బారిన పడుతున్న ద్విచక్రవాహనదారులు

కూకట్‌పల్లి, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): నిత్యం లక్షలాది మంది ప్రయాణం చేసే ముంబై జాతీయ రహదారిలో ఎక్కడ పడితే అక్కడ గుంతలు కనబడుతున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ద్విచక్రవాహనదారులు వాహనాలు నడుపుతున్నారు. కూకట్‌పల్లి జోనల్ పరిధిలో ఉన్న ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లు సైతం చాలా వరకు దెబ్బతిన్నాయి. వర్షాలతో రోడ్ల కంకర తేలడంతో పాటు ప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయి.



గుంతలమయంగా మారిన మూసాపేట నుంచి కూకట్‌పల్లి వైజంక్షన్‌కు వెళ్లే రహదారి



గుంతలమయంగా మారిన సాయిబాబానగర్ నుంచి మెట్రో వైపు వెళ్లే రోడ్డు

మూసాపేట పరిధిలో..

మూసాపేట మెట్రో స్టేషన్ నుంచి కూకట్‌పల్లి వై జంక్షన్‌కు వెళ్లే జాతీయ రహదారిలో రోడ్డు గుంతలమయంగా మారింది. గుంతల్లో వర్షం నీరు నిండి ఉండటంతో ద్విచక్రవాహనదారులు గాయాలపాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. సర్కిల్ కార్యాలయం నుంచి మూసాపేటకు వెళ్లే ప్రధాన రహదారి కూడా రోడ్డు గుంతలమయంగా మారింది.

కూకట్‌పల్లి డివిజన్‌లో..

కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో కూకట్‌పల్లి డివిజన్‌లోని మైత్రినగర్, సాయినగర్, సాయిబాబానగర్‌తో పాటు పలు కాలనీలలో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. సాయిబాబానగర్ ప్రధాన రోడ్డు వర్షాలకు కొట్టుకుపోయింది. షాపూర్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, జగద్గిరిగుట్ట నుంచి వచ్చే వేలాది మంది ఇదే మార్గంలో కూకట్‌పల్లి మెట్రో మీదుగా హైటెక్ సిటీ వైపు వెళ్తుంటారు. రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాహనాలు నడపాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నల్లచెరువు సమీపంలో మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న గుంత

ప్రమాదకరంగా ఉన్న గుంత..

నల్లచెరువు పార్కు శేషాద్రినగర్ వైపు ఉన్న గేటు ఎదురుగా మూలమలుపులో గుంత ప్రమాదకరంగా ఉందని కాలనీవాసులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూలమలుపులో ఉన్న గుంతలో ద్విచక్రవాహనదారులు పడటంతో ఎంతో మంది గాయాలబారిన పడ్డారని, అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఇంజనీరింగ్ అధికారులు నిద్రమత్తు వీడి కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మరమ్మతులు చేస్తాం

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో చాలా రోడ్లకు ఇప్పటికే మరమ్మతులు చేశాం. ప్రమాదకరంగా ఉన్న ప్రకాశ్‌నగర్ రోడ్డుకు రెండు నెలల క్రితమే సీసీ వేశాం. కురుస్తున్న వర్షాలతో చాలా చోట్ల రోడ్లు గుంతలమయంగా మారాయి. వాటిని గుర్తించి వీలైనంత త్వరగా మరమ్మతులు చేయిస్తాం. **- జూపల్లి సత్యనారాయణ, కూకట్‌పల్లి కార్పొరేటర్**



ఓనం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

ప్రేమ, ఐక్యతలకు ప్రతీక ఓనం

షాపూర్‌నగర్, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి): స్నేహం, ప్రేమ, ఐక్యత పరిమళం వెదజల్లే పండుగ ఓనం అని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానందర్ అన్నారు. ఆదివారం గాజులరామారం సర్కిల్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీ పారడైజ్ ఫంక్షన్‌హాల్‌లో మలయాలీస్ వెల్ఫేర్ సొసైటీ, జీడిమెట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన 22వ ఓనమ్ సెలబ్రేషన్స్‌కు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పుట్టిన ప్రాంతాన్ని, సంస్కృతీ సంప్రదాయాలను మరువ కుండా తాము నివసిస్తున్న ప్రాంతంలోనే ఓనమ్ పండుగను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్నేహం, ప్రేమ, ఐక్యతలకు ప్రతీక ఓనమ్ అని అన్నారు. కార్యక్రమంలో మలయాలీస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కె. పొన్నప్పస్, వైస్ ప్రెసిడెంట్ లాలూ కుట్టన్, జనరల్ సెక్రెటరీ సునీల్, ట్రెజరర్ ఈఎం బైజు, అడ్వైజర్ విశ్వనాథన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సునీల్, సీఎస్ రాజు, శిజు, ప్రదీప్, డానియల్, బీఆర్ఎస్ నాయకులు పుప్పాల భాస్కర్, శ్రీనివాస్‌యాదవ్, సంజయ్, కమలాకర్, ప్రభాకర్ పాల్గొన్నారు.



శ్రీశైలంగౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాలనీ అసోసియేషన్ సభ్యులు

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి: కూన

షాపూర్‌నగర్, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు, అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఆదివారం షాపూర్‌నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కొందరు ఆహ్వాన పత్రికలు అందజేయగా, మరికొందరు తమ కాలనీల్లోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని కోరారు. స్థానిక సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని శ్రీశైలంగౌడ్ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి

గాజులరామారం, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ విమర్శించారు. గాజులరామారం డివిజన్‌లోని భవానీనగర్‌లో కొత్త రోడ్డు వేసేందుకు రూ. 41 లక్షలు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో రోడ్డు పనులు ప్రారంభించే ప్రాంతంలో ఆయన ఆదివారం పర్యటించారు. తమ బస్తీకి సరైన రోడ్డు సదుపాయం లేక ఇబ్బంది పడుతున్నామని కొద్ది రోజుల భవానీనగర్ వాసులు శ్రీశైలం గౌడ్‌ను కలిసి చెప్పడంతో ఆయన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో మాట్లాడి నూతన రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ, ప్రతాప్‌రెడ్డి , పాండు, నర్సింగరావు, మహికుమార్ చౌదరి పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న భరత్ సింహారెడ్డి

అయ్యప్ప దీక్షతో భక్తి భావం పెంపు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి) : అయ్యప్ప దీక్షతో భక్తిభావం పెంపొందుతుందని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో తత్వ మహిసేవా సమాజం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం డిసెంబరు 6న సుచిత్రలోని టీఎస్ఆర్ నార్త్ సిటీ ఓపెన్ గ్రౌండ్‌లో తత్వ మహిసేవా సమాజం వారు నిర్వహించనున్న 18వ మహా పడిపూజ పోస్టర్‌ను, సేవా సమాజం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తత్వ మహిసేవా సమం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదనరావు, సిద్ది రాములు, జ్ఞానేశ్వర్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ప్రమాద స్థలంలో ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్న పోలీసులు

లారీని ఢీకొన్న ప్రైవేట్ బస్సు.. డ్రైవర్‌కు గాయాలు

బాలానగర్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా నుంచి జీడిమెట్ల వైపు వెళుతున్న లారీని ఓవర్ టేక్ చేయబోయిన ఓ ప్రైవేటు బస్సు వేగంగా వచ్చి టిప్పర్ లారీని ఢీకొట్టింది. ఈ ఘటన ఆదివారం ఉదయం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉషా కంపెనీ సమీపంలో జరిగింది. నర్సాపూర్ చౌరస్తా నుంచి లారీ జీడిమెట్ల వైపు వస్తుండగా ప్రైవేటు బస్సు వెనుక నుంచి ఓవర్ టేక్ చేయబోయి ముందు భాగం లారీ వెనుక బాడీకి తగిలింది. దీంతో బస్సు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. స్పందించిన స్థానికులు బస్సు డ్రైవర్‌ను ఆటోలో చికిత్స కోసం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. లారీ బస్సు రోడ్డుపై నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో సమాచారం అందుకున్న బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు అక్కడకు చేరుకుని లారీ, ప్రైవేటు బస్సును పక్కకు తీసి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీల ఏర్పాటు



జేఎన్‌టీయూ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): జనం రద్దీగా ఉండే ప్రాంతాల్లో వ్యాపార ప్రకటనల కోసం నిర్వాహకులు సర్కిల్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా జేఎన్‌టీయూ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తుంది. రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు ఎటువంటి అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా పెద్ద పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నెలల తరబడి అలానే ఉంచేస్తున్నారు. జేఎన్‌టీయూ చౌరస్తా, టెంపుల్ బస్టాప్, రమ్యగ్రౌండ్, నెక్సస్ మాల్ చౌరస్తా, కేపీహెచ్‌బీ కమాన్ ప్రాంతాల్లో ప్రమాదాలు పొంచి ఉన్నా సంబంధిత అధికారులు ఆమ్యామ్యాలు తీసుకుంటూ నిర్వాహకులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, డీఆర్ఎఫ్ ఉద్యోగులు పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో అధికారికంగా ఉన్న హోర్డింగ్స్‌కు కాకుండా ఎవరికి ఇష్టమొచ్చిన ప్రదేశంలో వారు ఏర్పాటు చేసుకుంటున్నారు. రూ.లక్షల్లో పెట్టాల్సిన ఖర్చు వేలల్లోనే అవుతుండటంతో అక్రమ మార్గంలో ఫ్లెక్సీల ప్రచారం జోరుగా సాగుతోంది.

అడుగుకో గుంత.. ప్రయాణం ఎలా?



గాజులరామారం ప్రాథమిక పాఠశాల ముందు ఏర్పడిన గుంత

- గాజులరామారం డివిజన్‌లో అధ్వానంగా ప్రధాన, అంతర్గత రోడ్లు
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

గాజులరామారం, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని రోడ్లు గుంతలుపడి అధ్వానంగా మారడంతో రాకపోకలకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. దేవేందర్‌నగర్ ప్రధాన రోడ్డుపై ఎక్కడ చూసినా అడుగు లోతు గుంతలు ఏర్పడ్డాయి. వాటిలో డ్రైనేజీ నీరు చేరి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. ముఖ్యంగా రాత్రి వేళ వాహనదారులు ఆ గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రోడ్డుపై నిత్యం ద్విచక్ర వాహనాలు మొదలుకొని భారీ వాహనాల వరకు రాకపోకలు సాగిస్తుంటాయి. మహాదేవపురం నుంచి దేవేందర్‌నగర్ మీదుగా కైసర్‌నగర్‌కు , గాజులరామారం నుంచి దేవేందర్‌నగర్ మీదుగా బాచుపల్లి, ప్రగతినగర్ వైపు భారీ వాహనాలు నడుస్తుండటం వల్ల రావినారాయణరెడ్డి నగర్‌లోని వినాయక ఆలయం సమీపంలో రోడ్డు గుంతలమయంగా మారింది. హెచ్‌పీ పెట్రోల్ బంక్, గాజులరామారం ప్రాథమిక పాఠశాల రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. అధికారులు స్పందించి, రోడ్లపై గుంతలను పూడ్చాలని పలు బస్తీల వాసులు కోరుతున్నారు.



రవినారాయణరెడ్డినగర్ రోడ్డుపై ఏర్పడిన గుంతలు



హెచ్‌పీ పెట్రోల్ బంక్ ముందు రోడ్డుపై ఏర్పడిన గుంత వద్ద ప్రమాదం జరగకుండా ఉంచిన ప్లాస్టిక్ పోల్



గుంతల్లో నెమ్మదిగా వెళ్తున్న వాహనాలు

కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో..



రోడ్డులో భారీ గుంతలు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి) : వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. ప్రధాన రహదారిపై అడుక్కో గుంత ఏర్పడింది. దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం నుంచి జీడిమెట్ల పారిశ్రామిక వాడకు వెళ్లే గేటు వరకు అడుగు లోతు గుంతలు పడటంతో ఈ మార్గంలో ప్రయాణించే భారీ వాహనదారులతో పాటు కార్లు, ద్విచక్ర వాహనదారులు నరక యాతన అనుభవిస్తున్నారు. ఎన్టీఆర్ విగ్రహం, అయ్యప్ప దేవాలయం, స్టీల్ సిటీ కమాన్, పెట్రోల్ బంక్ ప్రాంతాల్లో రోడ్డు అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రయాణం చేయలేని పరిస్థితి నెలకొంది. దాదాపు కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తిగా దెబ్బతింది. మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు లోని గుంతలను పూడ్చాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

నిత్యం ఈ రోడ్డులో కనీసం మూడుసార్లు అయినా అన్ లోడింగ్ నిమిత్తం ప్రయాణం చేస్తుంటా. సుమారు ఐదు వందల మీటర్ల మేర రోడ్డుపై గుంతలు ఉన్నాయి. దీంతో వాహనం తరచూ రిపేర్‌కు వస్తోంది. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలి.

శ్రీనివాస్, ట్రక్ డ్రైవర్

శాశ్వత పరిష్కారం చూపాలి

ఈ రోడ్డుపై 20 ఏళ్లుగా ప్రయాణం చేస్తున్నా. గుంతలు పడ్డాయని పత్రికల్లో కథనాలు వస్తే గుంతల్లో తూతూ మంత్రంగా కంకర, పౌడర్ గుంతల్లో పోసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో ప్రజాధనం వృథా అవడం తప్ప ప్రయోజనం ఉండటం లేదు. అధికారులు స్పందించి సీసీ రోడ్డు వేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

లక్ష్మణ్ , స్థానికుడు



రోడ్డుపై నిలిచిన మురుగు నీరు

మురుగు నీరు వెళ్లే దారిలేక..

గాజులరామారం, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి) : ముందు చూపు లేకుండా అధికారులు చేపట్టిన అభివృద్ధి పనులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గాజులరామారం గ్రామంలోని చిత్తారమ్మ దేవి ఆలయ సమీపంలో ఉన్న ప్రధాన రోడ్డులో మురుగు నీరు చేరి దుర్వాసనతో ఆ రోడ్డుపై వెళ్లే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఇక్కడ సీసీ రోడ్డు నిర్మించిన అధికారులు వర్షపు నీరు, మురుగు నీరు పక్కనే ఉన్న డ్రైనేజీ నాలాలోకి వెళ్లేలా ఏర్పాట్లు చేయలేదు. దీంతో వర్షం వచ్చినప్పుడల్లా మోకాలులోతు నీరు రోడ్డుపైనే నిలిచిపోతోంది. దీంతో వాహనదారులు ఈ రోడ్డుపై వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మురుగునీరు, వర్షం నీరు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కాలనీ ఒకటే.. పేర్లు అనేకం!

- ప్రాంతాలను విభజించి కొత్త పేర్లు పెడుతున్న లోకల్ లీడర్లు
- పెత్తనం చెలాయించేందుకేనంటున్న స్థానికులు
- చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు



పీజేఆర్‌నగర్ ఫేజ్-2 కమ్యూనిటీహాల్

హైదర్‌నగర్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): కాలనీ ఒకటే.. కానీ పేర్లు అనేకం ఇదేంటి అనుకుంటున్నారా? అవును మీరు పీజేఆర్‌నగర్‌కు వెళ్తే ఇట్టే తెలిసిపోతుంది. అక్కడ నివాసం ఉంటున్న వారికి అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రాంతంలోని పీజేఆర్‌నగర్‌లో నెలకొన్న పరిస్థితి ఇది. 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జేఎన్ఎన్ఆర్ఎం గృహ సముదాయాలను అర్హులైన పేదలకు కేటాయించింది. పేదల పెన్నిధిగా పనిచేసిన అప్పటి ఎమ్మెల్యే పీజేఆర్ పేరును ఈ కాలనీకి పెట్టారు. సర్వే నంబర్ 57, 336 రెండూ ప్రభుత్వ సర్వే నంబర్లు. కానీ అక్కడ రాజకీయం చేయడానికి బ్లాకులను విడగొట్టి కొత్త పేర్లు పెట్టి పెత్తనంచెలాయించేందుకు కొందరు పూనుకున్నారు. జీహెచ్‌ఎంసీ రూ.2 కోట్ల వ్యయంతో సకల సౌకర్యాలతో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మిస్తుంటే అక్కడ కొందరు లీడర్లు వసూళ్లు చేసి ప్రభుత్వ జాగా కబ్జా చేసి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తున్నారు. ఇదంతా అలా ఉంటే తాజాగా మారుతీనగర్, పీజేఆర్‌నగర్ ఫేజ్-2 పేర్లతో స్థానిక నివాసితుల అడ్రస్‌ను గల్లంతు చేసే విధంగా నాయకులు పేర్లు పెడుతుండటంతో స్థానిక నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్నా, ప్రైవేటు పేర్లతో కమాన్‌లు ఏర్పాటు చేస్తున్నా రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం

చెత్త తరలింపులో నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం!

- సూరారం, గాజులరామారం డివిజన్లలో పేరుకుపోతున్న చెత్త
- రోగాలకు గురవుతున్న ప్రజలు

షాపూర్‌నగర్, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి): సూరారం, గాజులరామారం డివిజన్ల పరిధిలో పారిశుధ్యం పడకేయడంతో ఎక్కడ పడితే అక్కడ చెత్త పేరుకుపోయి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సూరారం డివిజన్‌లోని సంజయ్‌గాంధీనగర్, కళావతినగర్, మార్కండేయనగర్, నెహ్రూనగర్, న్యూషాపూర్‌నగర్‌ల్లోను, గాజులరామారం డివిజన్‌లోని ఆదర్శనగర్, హెచ్ఏఎల్‌కాలనీ, మెట్‌కానిగూడ తదితర ప్రాంతాల్లో చెత్త భారీగా పేరుకుపోయింది. చెత్త వర్షానికి తడిసి దుర్వాసన వస్తోందని, దోమలు, ఈగలు విజృంభించడంతో రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది చెత్త తొలగింపు పనులను నిర్లక్ష్యం చేయడం వల్లే గుట్టలుగా చెత్త పేరుకు పోతున్నదని ఆయా ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు చెత్తను తరలించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సూరారం, గాజులరామారం డివిజన్ల ప్రజలు కోరుతున్నారు.



షాపూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేరుకుపోయిన చెత్త



సంజయ్‌గాంధీనగర్‌లో ..



హెచ్ఏఎల్ కాలనీలో ..



నెహ్రూనగర్ బొందలగడ్డ పక్కన..

'సేవా భారతి' ట్రస్టీగా రవీంద్రనాథ్



రవీంద్రనాథ్‌ను సన్మానిస్తున్న 'సేవా భారతి' ప్రతినిధులు

అల్లాపూర్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): కొన్నేళ్లుగా పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, మహిళలకు కుట్టు మిషన్ తర్ఫీదుతో పాటు ఉచితంగా మిషన్ల అందజేత వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న 'సేవా భారతి' ట్రస్టీగా సామాజిక వేత్త దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. 'సేవా భారతి' చేస్తోన్న సామాజిక సేవ ద్వారా స్ఫూర్తి చెంది తాను కూడా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించానన్నారు. 'సేవా భారతి' తనపై ఉంచిన బాధ్యతను నిబద్ధతతో నెరవేర్చుతానని ఆయన పేర్కొన్నారు. శనివారం రాత్రి మోతీనగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సేవా భారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు. ట్రస్టీగా నియమించి రవీంద్రనాథ్‌ను శాలువాతో సత్కరించారు.

లక్ష్మీనగర్‌లో బాలుడి అదృశ్యం



శ్యామ్ కుమార్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి) : బాలుడు అదృశ్యమైన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని నర్సీపట్నానికి చెందిన లక్ష్మి గుండ్ల పోచంపల్లి లక్ష్మీనగర్ కాలనీలో నివాసముంటూ ఇళ్లలో పని చేస్తోంది. ఈమె మనవడు శ్యామ్‌కుమార్ (7) దసరా సెలవులకు ఇటీవల గుండ్లపోచంపల్లికి వచ్చాడు. ఈనెల 3వ తేదీన మనవడిని ఇంట్లో ఉంచి లక్ష్మి ఇళ్లలో పని చేసేందుకు వెళ్లింది. పని ముగించుకొని ఆమె తిరిగి వచ్చేసరికి శ్యామ్‌కుమార్ ఇంట్లో లేడు. చుట్టు పక్కల వారితో పాటు తెలిసిని వారిని అడిగినా బాలుడి ఆచూకీ లభించలేదు. దీంతో లక్ష్మి పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

షాపుల ఎదుట అక్రమ పార్కింగ్‌తో సమస్యలు

- రోడ్డు ఇరుకుగా మారి ట్రాఫిక్ ఇబ్బందులు
- పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు

నిజాంపేట, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి) : నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో రోడ్లకు ఇరువైపులా ఉన్న షాపుల వారు తమ దుకాణం ముందు ఉన్న ఫుట్‌పాత్‌లను పూర్తిగా ఆక్రమించారు. దీంతో షాపింగ్‌కు వచ్చే కొనుగోలుదారులు తమ వాహనాలను ఆయా షాపుల ముందు రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో రోడ్లు ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. షాపుల వారు తమ వ్యాపారంపైనే దృష్టి పెడుతున్నారు తప్ప.. రోడ్డుపై ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్య గురించి పట్టించుకోవడం లేదు. తమ షాపునకు వచ్చే కస్టమర్ల వాహన పార్కింగ్‌కు స్థలం చూపించడం లేదు. ప్రగతినగర్ గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో షాపుల ముందు అడ్డదిడ్డంగా వాహనాలను పార్కింగ్ చేస్తే చలాన్లు విధించే వారు. దీంతో షాపుల ముందు ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేసేవారు కాదు. అయితే, మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడ్డాక షాపుల ముందు అక్రమ పార్కింగ్‌లను పట్టించుకోవడం మానేశారు. అంతేకాదు.. మున్సిపల్ అధికారులు, మున్సిపల్ రెవెన్యూ అధికారులు దుకాణదారులకు లైసెన్స్ ఇవ్వడం వరకు పరిమితమయ్యారు తప్ప.. కస్టమర్లకు వ్యాపారులు పార్కింగ్ సదుపాయం కల్పించాలనే నిబంధనను పెట్టడం లేదు. దీంతో షాపుల ముందు రోడ్డుపై వాహనాల పార్కింగ్‌ను వ్యాపారులు ప్రోత్సహిస్తూ ట్రాఫిక్ సమస్యకు కారణమవుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రగతినగర్ ప్రధాన రోడ్డులో పర్యటించి షాపుల ముందు అడ్డదిడ్డంగా వాహనాలను పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ప్రగతినగర్ ప్రధాన రోడ్డులోని ఓ హోటల్ ముందు పార్కింగ్ చేసిన వాహనాలు



అదే రోడ్డులోని ఐస్ క్రీమ్ సెంటర్ వద్ద ..